# ద్వితీయోపదేశ కాండము 3వ అధ్యాయము

## బాషాను రాజైన ఓగు హతము

1 మనము తిరిగి బాషాను మార్గమున వెళ్లినప్పుడు బాషాను రాజైన ఓగును అతని ప్రజలందరును ఎద్రెయీలో మనతో యుద్ధము
చేయుటకు బయలుదేరి యెదురుగా రాగా 2 యెహోవా నాతో ఇట్లనెను – అతనికి భయపడకుము, అతనిని అతని సమస్త జనమును
అతని దేశమును నీ చేతికి అప్పగించియున్నాను. హెష్బోనులో నివసించిన అమోరీయుల రాజైన సీహోనుకు చేసినట్లు ఇతనికిని చేయవ
లెననని చెప్పెను. 3 అట్లు మన దేవుడైన యెహోవాబాషాను రాజైన ఓగును అతని సమస్త జనమును మనచేతికి అప్పగించెను; అతనికి
శేషమేమియు లేకుండ అతనిని హతము చేసితిమి. 4 ఆ కాలమున అతని పురములన్నిటిని పట్టుకొంటిమి. వారి పురములలో మనము
పట్టుకొనని పురమొకటియు లేదు. బాషానులో ఓగురాజ్యమగు అర్గోబు ప్రదేశమందంతటనున్న అరువది పురములను పట్టుకొంటిమి.
5 ఆపురములన్నియు గొప్ప ప్రాకారములు గవునులు గడియలునుగల దుర్గములు. అవియుగాక ప్రాకారములేని పురములనేకలములను
పట్టుకొంటిమి. 6 మనము హెష్బోను రాజైన సీహోనుకు చేసినట్లు వాటిని నిర్మూలము చేసితిమి; ప్రతిపురములోని స్త్రీ పురుషులను
పిల్లలను నిర్మూలము చేసితిమి; 7 వారి పశువులనన్నిటిని ఆ పురముల సొమ్మును దోపిడిగా తీసికొంటిమి. 8 ఆ కాలమున అర్నోను
ఏరు మొదలుకొని హెర్మోను కొండవరకు యొర్దాను అవతలనున్న దేశమును అమోరీయుల యిద్దరు రాజుల యొద్దనుండి పట్టుకొంటమి.
9 సీదోనీయులు హెర్మోనును షిర్యోనని అందురు. అమోరీయులు దానిని శెనీరని అందురు. 10 మైదానమందలి పురములన్నిటిని
బాషానునందలి ఓగు రాజ్యపురములైన సల్కా ఎద్రెయీ అనువాటివరకు గిలాదంతటిని బాషానును పట్టుకొంటిమి. 11 రెఫాయీయులలో
బాషాను రాజైన ఓగు మాత్రము మిగిలెను. అతని మంచము ఇనుప మంచము. అది అమ్మోనీయుల రబ్బాలోనున్నది గదా? దాని
పొడుగు మనుష్యుని మూరతో తొమ్మిది మూరలు దాని వెడల్పు నాలుగు మూరలు.

**Deuteronomy 3 :*****The conquest of Og king of Bashan.*** 3:1 Then we turned, and went up the way to
Bashan: and Og the king of Bashan came out against us, he and all his people, to battle at Edrei. 3:2 And the LORD said unto me,
Fear him not: for I will deliver him, and all his people, and his land, into thy hand; and thou shalt do unto him as thou didst unto
Sihon king of the Amorites, which dwelt at Heshbon. 3:3 So the LORD our God delivered into our hands Og also, the king of
Bashan, and all his people: and we smote him until none was left to him remaining. 3:4 And we took all his cities at that time,
there was not a city which we took not from them, threescore cities, all the region of Argob, the kingdom of Og in Bashan. 3:5
All these cities *were* fenced with high walls, gates, and bars; beside unwalled towns a great many. 3:6 And we utterly destroyed
them, as we did unto Sihon king of Heshbon, utterly destroying the men, women, and children, of every city. 3:7 But all the
cattle, and the spoil of the cities, we took for a prey to ourselves. 3:8 And we took at that time out of the hand of the two kings of
the Amorites the land that *was* on this side Jordan, from the river of Arnon unto mount Hermon; 3:9 (*Which* Hermon the
Sidonians call Sirion; and the Amorites call it Shenir;) 3:10 All the cities of the plain, and all Gilead, and all Bashan, unto
Salchah and Edrei, cities of the kingdom of Og in Bashan. 3:11 For only Og king of Bashan remained of the remnant of giants;
behold, his bedstead *was* a bedstead of iron; is it not in Rabbath of the children of Ammon? nine cubits was the length thereof,
and four cubits the breadth of it, after the cubit of a man.

## పురముల పంపకము

12 అర్నోను లోయలో నున్న ఆరోయేరు మొదలుకొని గిలాదు మన్నెములో సగమును, మనము అప్పుడు స్వాధీనపరచు
కొనిన దేశమును, దాని పురములను రూబేనీయులకును గాదీయులకును ఇచ్చితిని. 13 ఓగు రాజు దేశమైన బాషాను యావత్తును
గిలాదులో మిగిలినదానిని, అనగా రెఫాయీయుల దేశమనబడిన బాషాను అంతటిని అర్గోబు ప్రదేశమంతటిని మనష్షే అర్ధగోత్రమున
కిచ్చితిని. 14 మనష్షే కుమారుడైన యాయీరు గెషూరీయుల యొక్కయు మాయాకాతయు యొక్కయు సరిహద్దుల వరకు అర్గోబు ప్రదేశ
మంతటిని పట్టుకొని, తన పేరునుబట్టి వాటికి యాయీరు బాషాను గ్రామములని పేరు పెట్టను. నేటివరకు ఆ పేర్లు వాటికున్నవి.
15 మాకీరీయులకు గిలాదు నిచ్చితిని. 16 గిలాదు మొదలుకొని అర్నోను లోయ మధ్యవరకును, యబ్బోకు నదివరకును అమ్మోనీయుల
పడమటి సరిహద్దు వరకును 17 కిన్నెరెతు మొదలుకొని తూర్పుదిక్కున పిస్గా కొండ చరియల దిగువగా, ఉప్పు సముద్రము అనబడిన
ఆరాబా సముద్రము వరకును వ్యాపించియున్న అరాబా ప్రదేశమును, యొర్దాను లోయ మధ్యభూమిని రూబేనీయులకును గాదీయులకును
ఇచ్చితిని. 18 ఆ కాలమందు నేను మిమ్మును చూచి–మీరు స్వాధీనపరచుకొనునట్లు మీ దేవుడైన యెహోవా ఈ దేశమును మీకిచ్చెను.
మీలో పరాక్రమవంతులందరు యుద్ధసన్నద్ధులై మీ సహోదరులగు ఇశ్రాయేలీయుల ముందర నది దాటవలెను. 19 అయితే యెహోవా
మీకు విశ్రాంతి నిచ్చినట్లు మీ సహోదరులకును, విశ్రాంతినిచ్చువరకు, 20 అనగా మీ దేవుడైన యెహోవా యొర్దాను అద్దరిని వారి

కిచ్చుచున్న దేశమును వారును స్వాధీనపరచుకొనువరకు, మీ భార్యలును మీ పిల్లలును మీ మందలును నేను మీకిచ్చిన పురములలో
నివసింపవలెను. తరువాత మీలో ప్రతివాడును నేను మీకిచ్చిన తన తన స్వాస్థ్యమునకు తిరిగి రావలెనని మీకు ఆజ్ఞాపించితని. మీ
మందలు విస్తారములని నాకు తెలియును.

***The land of Gilead and Bashan.*** 3:12 And this land, *which* we possessed at that time, from Aroer, which *is* by the
river Arnon, and half mount Gilead, and the cities thereof, gave I unto the Reubenites and to the Gadites. 3:13 And the rest of
Gilead, and all Bashan, *being* the kingdom of Og, gave I unto the half tribe of Manasseh; all the region of Argob, with all Bashan,
which was called the land of giants. 3:14 Jair the son of Manasseh took all the country of Argob unto the coasts of Geshuri and
Maachathi; and called them after his own name, Bashan- havoth-jair, unto this day. 3:15 And I gave Gilead unto Machir. 3:16
And unto the Reubenites and unto the Gadites I gave from Gilead even unto the river Arnon half the valley, and the border even
unto the river Jabbok, *which is* the border of the children of Ammon; 3:17 The plain also, and Jordan, and the coast *thereof,* from
Chinnereth even unto the sea of the plain, *even* the salt sea, under Ashdoth-pisgah eastward. 3:18 And I commanded you at that
time, saying, The LORD your God hath given you this land to possess it: ye shall pass over armed before your brethren the
children of Israel, all *that are* meet for the war. 3:19 But your wives, and your little ones, and your cattle, (*for* I know that ye have
much cattle,) shall abide in your cities which I have given you; 3:20 Until the LORD have given rest unto your brethren, as well
as unto you, and *until* they also possess the land which the LORD your God hath given them beyond Jordan: and *then* shall ye
return every man unto his possession, which I have given you.

## మోషే యొర్దానును దాటకూడదు

21 ఆ కాలమున నేను యెహోషువతో ఇట్లంటిని – మీ దేవుడైన యెహోవా ఈ యిద్దరు రాజులకు చేసినదంతయు నీవు
కన్నులార చూచితివి గదా. నీవు వెళ్లుచున్న రాజ్యముల నన్నిటికిని యెహోవా ఆలాగుననే చేయును. 22 మీ దేవుడైన యెహోవా
మీ పక్షముగా యుద్ధము చేయువాడు గనుక వారికి భయపడవద్దని ఆజ్ఞాపించితిని. 23 మరియు ఆ కాలమున నేను – యెహోవా
ప్రభువా, నీ మహిమను నీ బాహుబలమును నీ దాసునికి కనుపరచ మొదలుపెట్టి యున్నావు. 24 ఆకాశమందేగాని భూమియందేగాని
నీవు చేయు క్రియలను చేయగల దేవుడెవడు? నీవు చూపు పరాక్రమమును 25 చూపగల దేవుడెవడు? నేను అద్దరికి వెళ్లి యొర్దాను
అద్దరినున్న యీ మంచి దేశమును మంచి మన్నెమును ఆ లెబానోనును చూచునట్లు దయచేయుమని నేను యెహోవాను బ్రతిమాలు
కొనగా 26 యెహోవా మిమ్మునుబట్టి నామీద కోపపడి నా మనవి వినకపోయెను. మరియు యెహోవా నాతో ఇట్లనెను– చాలును;
ఇకను ఈ సంగతిని గూర్చి నాతో మాటలాడవద్దు. 27 నీవు ఈ యొర్దానును దాటకూడదు గాని నీవు పిస్గాకొండయెక్కి కన్నులెత్తి
పడమటివైపును ఉత్తరవైపును దక్షిణవైపును తూర్పువైపును తేరిచూడుము. 28 యెహోషువకు ఆజ్ఞ ఇచ్చి అతని ధైర్యపరచి దృఢపరచుము.
అతడు ఈ ప్రజలను వెంటబెట్టుకుని నదిదాటి నీవు చూడబోవు దేశమును వారిని స్వాధీనపరచుకొనచేయును. 29 అప్పుడు మనము
బేత్పయోరు యెదుటనున్న లోయలో దిగియుంటిమి.

***Moses encourages Joshua.*** 3:21 And I commanded Joshua at that time, saying, Thine eyes have seen all that the LORD
your God hath done unto these two kings: so shall the LORD do unto all the kingdoms whither thou passest. 3:22 Ye shall not
fear them: for the LORD your God he shall fight for you. 3:23 And I besought the LORD at that time, saying, 3:24 O Lord GOD,
thou hast begun to shew thy servant thy greatness, and thy mighty hand: for what God *is there* in heaven or in earth, that can do
according to thy works, and according to thy might? 3:25 I pray thee, let me go over, and see the good land that *is* beyond Jordan,
that goodly mountain, and Lebanon. 3:26 But the LORD was wroth with me for your sakes, and would not hear me: and the
LORD said unto me, Let it suffice thee; speak no more unto me of this matter. 3:27 Get thee up into the top of Pisgah, and lift up
thine eyes westward, and northward, and southward, and eastward, and behold *it* with thine eyes: for thou shalt not go over this
Jordan. 3:28 But charge Joshua, and encourage him, and strengthen him: for he shall go over before this people, and he shall
cause them to inherit the land which thou shalt see. 3:29 So we abode in the valley over against Beth- peor.